సాయంత్రం ఐదున్నరయింది

ఆబిడ్స్‌లో కంపెనీ బస్ దిగేడు, సుందరం. చిక్కడపల్లిలో దిగవలసిన వాడు — ఇక్కడి దాకా వచ్చేశాడు

ఏం చేయాలో ఎటుపోవాలో తెల్చుకోలేక చేసిన పని అది.

జీ.పీ.వో. లోపలికి వెళ్లి ఒకసారి హాలంతా కలయజూసి మళ్లీ బయటికొచ్చాడు పుస్తకాల షాపుల ముందు పచార్లు చేయసాగేడు. రకరకాల పుస్తకాలు, పేర్లు చదువుతూ, ముఖచిత్రాలు చూస్తూ అటూ ఇటూ తిరిగేడు

అరగంట గడిచింది

రోడ్ దాటి పియమ్‌జీ ఆఫీస్ దాకా నడిచి ఆగేడు. పక్కగా అరటిపండ్ల బండి కనపడింది రెండు పండ్లుకొని తిన్నాడు



పేవ్‌మెంట్ మీద నడవసాగేడు. నాంపల్లి చౌరస్తా ఎచ్చింది ఇది మరో మజిలీ.

రోడ్లన్నీ రద్దీగా వున్నై. బస్సులు రద్దీగా వున్నై మనుషులు పరుగెత్తుతున్నారు. వాహనాలూ పరుగెత్తుతున్నై. ఎత్తయిన భవంతుల్లో దీపాలు వెలుగుతున్నై. వాటిలో రకరకాల నీడలు, వాట్కింద రకరకాల క్రీనీడలు

బస్‌లు ఒకదాని వెంట వొకటి సర్రున దూసుకు వచ్చి చౌరస్తాకు ప్రదక్షిణచేసి వెళ్లి పోతున్నై పేవ్‌మెంట్ పక్కగా దుకాణాల్లో బేరాలు సాగిపోతున్నై

''టైమెంత మాస్టారు ?'' — ఎవరో అడుగుతున్నారు

''సాడేసాత్'' అని సాగిపోయాడు, రెండో ఆయన

కాళ్లు పీకుతున్నట్లనిపించింది సుందరంకి తలపోటుగావుంది పావలా ఇచ్చి పల్లీలుకొన్నాడు ఒక్కొక్కగింజే నోట్లో వేసుకుంటూ బస్‌స్టాప్ దాకా ముందుకు నడిచేడు

బస్‌వచ్చి ఆగింది ఎక్కేశాడు

చిక్కడపల్లికి టికెట్ తీసుకుని బస్‌ని కలయచూడసాగేడు— ఎక్కడన్నా కూర్చునే జాగా వుందేమోనని

సరిగ్గా అప్పుడే అతని కంట్లోపడింది — ముందుగావున్న సీట్లల్లో ఒకదానిలో — ఆమె !

''రమణి !'' — సుందరం పెదవులు గొణుక్కున్నై. గుండెలు జారినట్లయింది. పల్లీల్ని నములుతున్న దవడలు అసంకల్పంగా ఆగి, గిట్టకరచుకున్నట్లయింది తలపోటు తాటి ప్రమాణానికి లేచింది.

నలువైపులా పరుగులు పెడుతున్న బాధను ఒక్కచోట పట్టి నిలవడానికి ప్రయత్నంచేస్తోంది మనస్సు.

అతని కళ్లముందు ఏవేవో ఆకారాలు మెదలసాగేయి.

వాటిల్లో అతను స్పుటంగా గుర్తించలిగిం దల్లా ఒక్కటే ! — అది — తెరచుకుంటున్న మొసలినోరు !!

* * *

సుందరం ఇంటికి చేరేసరికీ —

రాత్రి ఎన్మిమిదిన్నర దాటింది

అప్పటికే —

అనుకోకుండా వెలువడిన ఎన్నికల వార్తలా దిగబడ్డారు — తండ్రి — మాధవయ్య, తమ్ముడు — రామ్మూర్తి

కుశల ప్రశ్నలు అయినై పరామర్శలు ముగిసినై

భోజనాల దగ్గర అడిగేడు, మాధవయ్య ''జీతాల రోజన కూడా ఇంత ఆలశ్యమేవిటిరా సుందరం పిల్లలు నీకోసం చూసి చూసి ఇప్పుడే పడుకున్నారు.''

''అవసరమైన పనిబడింది ఒక ఫ్రెండ్ ఇంటికి సంతోష్‌నగర్‌దాకా వెళ్లిరావాల్సొచ్చింది'' పొడిపొడిగా సమాధానం చెప్పేడు

ప్రసన్న చురుగ్గా సుందరం కళ్లల్లోకి చూసి, మజ్జిగ పోసి పక్కకి కదిలింది భార్య చూపులకి తట్టుకోలేక తల దించుకని భోజనం ముగించాడు, సుందరం.

ఆరుబయట మంచాలు వేసింది ప్రసన్న వెన్నెల చల్లగా కురుస్తోంది సుందరంకి మాత్రం చిరుచెమట పట్టింది. రామ్మూర్తి తన పరిస్థితంతా తండ్రికి చెప్పే వుంటాడని సుందరం నమ్మకం.

కాస్సేపు పొడిపొడి మాటలు సాగినై

ఆ తర్వాత అడిగేడు, మాధవయ్య — ''ఉద్యోగమా సలక్షణమైన ఉద్యోగం ఏవిటిరా ఇది సుందరం ? — ఇల్లు చూడబోతే అయ్యవారి నట్టిల్లు కోడలు మెళ్లో నల్లపూసల గొలుసు కూడా పోయింది పిల్లలిద్దరికీ సరయిన గుడ్డల్లేవు నువ్వేమో ఒక్క జత బట్టలతో కాలక్షేపం చేస్తావుట; ఆ పిల్లకి నిండా రెండు చీరెలు లేవు ఏవిట్రా ఇదంతా !''

మాధవయ్య గొంతులో బాధ, దుఃఖం, విచారం. అప్పటికే ఆయనకి ఆయాసం వచ్చింది.

''ఇవన్నీ అట్టా వుంచు. అన్నం వండుకో డానికి రెండు మంచి గిన్నెలు లేవు, తనకు రెండో లుంగీ లేదు.'' తమ్ముడు

సుందరం వింటున్నాడు మాటా పలుకూ లేదు

ప్రసన్నకూ వినపడుతున్నై ఈ మాటలు ఆమె కంచం ముందు కూర్చున్నదన్నమాటేగానీ, ముద్ద గొంతు దిగడం లేదు

''నెలకు ఎంతలేదన్నా ఆరొందలు వస్తయ్‌ట సంసారం చూడబోతే నిండా మూడు సొట్టలు లేవు ఇల్లేమో అదృష్ట వశాత్తూ వందరూపాయల్లో దొరికె''

''ఇంత ఇంటికే నేను రెండొందల పాతిక కట్టుతుంటినిగా'' అన్నాడు రామ్మూర్తి,

''మరి, వచ్చేదంతా ఏమైపోతున్నట్టు ? లక్షణంగా, ఆనందంగా కళకళ్లాడుతూ బతకాల్సినవాళ్లు — ఇట్టా హీనంగా పూటలు గడపడం ఏవిటో నాకేవీ అర్థం కావడం లేదు అసలు — ఏవిటి నీ ఇబ్బందులు ?''

కొంచెం నిగ్గదీస్తున్నట్టుగానే వున్నై తండ్రి మాటలు.

సుందరం ఏమీ చెప్పలేదు

"ఇప్పుడు నేననేదేమంటే— అడపాదడపా ఇబ్బంది పడటం, ఖర్చులు ఎక్కువ కావడం, జీతం సరిపోకపోవడం— ఇవన్నీ అందరికి వుండే బాధలే. కానీ అవన్నీ ఇక్కడ శాశ్వతంగా పీటవేసు క్కూర్చున్నాయే''— తమ్ముడి వివరణ

"అవును పెళ్లికాకముందూ ఇదే పరిస్థితి, అయిన తర్వాతా ఇదే పరిస్థితి పోనీ మాకేమన్నా పావలా, అర్ధా అన్నా సహాయం చేస్తున్నావా అంటే అదీ లేదాయె రిటైరయి, మీ అమ్మా నేనూ చంద్రం— ఏదో అక్కడే కాలక్షేపం చేస్తుంటిమి. ఒకరికి పెట్టాలా, పోయాలా? ఏమీలేంది ఏమిటీ పరిస్థితి? తమ్ముణ్ణే చూడు వాడు మాత్రం—ఎన్ని బరువులు మోస్తున్నాడు? బావమరిది చదువా? వాడికీ ముగ్గురు పిల్లలా? అదేమంటే—వాడికి పై సంపాదన వుందంటారు, పోనీ అది— అది వదిలెయ్. నెలకు ఆరొందల చిల్లర తెచ్చుకొనే సాటివాళ్లంతా ఇలాగే చేస్తున్నారా సంసారాల్ని?''

మంచినీళ్ల చెంబూ, గ్లాసూ తెచ్చి నుంచం ప్రక్కగా వుంచి లోపలికి వెళ్లింది ప్రసన్న

మాధవయ్య తన ఘోషని మళ్లీ మొదలెట్టాడు "అటు మీ అత్తామామలు, బావమరదులదృష్టిలోనూ, ఇటు మనవాళ్లందరి దృష్టిలోనూ, నువ్వంటే ఎంత చులకనో నీకు తెలుసుగదా అసలేమిటి దీనికంతా కారణం? పోనీ, ఏవైనా అలవాట్లున్నాయా అంటే, అదీలేదాయె సిగరెట్టు ముట్టుకోవు, కాఫీ తాగవు ఎనిమిదేళ్లనుంచీ గుండెలమీద కుంపటిగానే వుంది — నీ పరిస్థితి నాకు ఆ పిల్లని చూస్తుంటే, నాకు కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నై మానానికి మగ్గే పిల్లగనక — రోజులు గడుపుకొస్తోంది — సంసారాన్ని బజార్నపడేయకుండా గోగుకాడలా దాన్ని చూస్తుంటే — నాకే కడుపు చెరువైపోతోంది ఇక వాళ్ల పుట్టింటివాళ్ల కెలావుంటుందో ఆలోచించు''

మామిడి ముక్కలు పళ్ళెంలోతెచ్చి అక్కడ వుంచి, పక్కనే గడపలో కూర్చుంది ప్రసన్న

తండ్రో, తమ్ముడో పళ్ళు తెచ్చేరని గ్రహించాడు, సుందరం.

అర్ధగంట గడిచింది

"మనం ఎన్ని మాట్లాడినా, ఏం చెప్పినా, బతిమాలినా, బామాలినా — వాడు ఉలకడు, పలకడు సంగతేమిటో చెప్పడు పోనీ అసలు నీ బాధేమిటో చెప్పరా — ఒక్కసారి విరగడ చేయడానికి ప్రయత్నిస్తానని — ఎంతగా నెత్తీ నోరూ కొట్టుకున్నా—ఏంలేదులే అంటాడు. ఏమిటో

నేను మాత్రం ఏంచేసేది?'' రామ్మూర్తి వేష్ట పడ్డాడు

మామగారివైపు, మరిదివైపు జాలిగా చూసింది ''అది నాకే తెలీదు మీకేం చెప్తారు'' అంది ఖాళీ ఎళ్లేల్ని తీసుకుని లోపలికి కదిలింది ఆమె వెళ్ళి, గుమ్మానికి అవతల నిలబడింది

కోడలివైపు పరీక్షగా చూశాడు మాధవయ్య. ఆకు దూసేసిన చిటికేశపు కొమ్మలా వుంది ఆమె !

ఆ తర్వాత చాలాసేపు మాధవయ్య తనని గురించి మాట్లాడేడు. జీవితంలో తాను ఎదుర్కొన్న కష్టాలూ, అనుభవించిన చేదు ఘటనలూ, స్వశక్తితో కుటుంబాన్ని ఒక స్థితికి తీసుకురావడానికి చేసిన ప్రయత్నా — అన్నీ ఆయన మాటల్లో వివరంగా ప్రోయినాయి

అప్పుడు సంభాషణ— అప్పు, ఆదాయాల మీదికి మళ్లింది

నగర జీవనంలో చుట్టుపక్కల వుండే ఆకర్షణలకి లోనుకావడం, అందులోనూ ఆ వయసులో వుండే సహజమైన వ్యామోహాలుండడం— వీటన్నిటి గురించి కూడా— తనకు తాను చెప్పుకుంటున్నట్లుగా— సుందరంకీ, రామ్మూర్తికీ చెప్పాడు, మాధవయ్య.

విగారూ. .చెప్పండి కథ

ఈ ప్రసక్తి వచ్చినప్పుడు ప్రసన్న అన్నది, అట్లాంటి అదృష్టం మాత్రం ఎక్కడిదీ ? ఇల్లు చూశారు గదా— కూర్చునేందుకు రెండు కుర్చీలు లేవు కనీసం. మేము సినిమా చూసి మూణ్ణెళ్లయింది. ఇంక నా బోంద ఆకర్షణలూ, వ్యామోహాలూ గురించి చెప్పుకోవడమెందుకూ?''

ఆమె మాటల్లోని నిర్వేదం అర్థమైంది మాధవయ్యకు. రామ్మూర్తికి అదేమీ కొత్త భోగట్టా కాదు. అతను హైదరాబాద్‌లోనే శ్రీనగర్ కాలనీలో వుంటూ అన్నావదినల పరిస్థితిని బాగా విశదంగానే ఆకళింపు చేసుకున్నాడు

మరికొంత సేపటికి అన్నది ప్రసన్న. ''తలకు మించిన అప్పుల్లో ఇరుక్కుపోవడమే ఈ బాధలన్నిటికీ కారణమని చెప్పుకున్నప్పుడు, ఆ ఊబి నుంచీ బయటికి లాగడానికి మా వాళ్ళు చేసిన ప్రయత్నాలూ తెలుసు గదా మీకు ? ఆ తర్వాత మాత్రం ఏమైంది ? మళ్లీ మామూలే ఈ కధ.''

ప్రసన్న మాటల్లోని దెప్పిపొడుపునీ, ఆ సమయంలో ఆమె తనకేసి చూసిన చూపుల్లోని వేడినీ గ్రహించిన సుందరం - చివాలున లేచి, విసురుగా లోపలి కెళ్ళిపోయాడు

ఎంతసేపు మాట్లాడుకున్నా ఆ ఆలోచనలు విడివడేవి కావని—మాధవయ్యకూ, రామ్మూర్తికీ, ప్రసన్నకూ తెలుసు సంభాషణంతా తండ్రీ కొడుకుల మధ్య సాగుతుంటే, ప్రసన్న లాంఛనంగా మధ్య మధ్య ఏదో అంటూ కూర్చుంది

జవాబు తెలీని ప్రశ్నల్ని ప్రశ్నలుగానే మనస్సుల్లో నొక్కి పట్టుకుని ఆ చర్చని విరమించారు

ప్రసన్న గదిలోకి వచ్చేసరికి— కళ్ళు మూసుకుని పడుకుని వున్నాడు సుందరం ''నిద్ర పట్టిందా ?'', అడిగింది ప్రసన్న సుందరం కళ్ళు తెరవలేదు మాట్లాడలేదు చాపమీద పిల్లల ప్రక్కన నడుం వాల్చింది ఆమె.

నిజానికి సుందరం మేలుకొనే వున్నాడు జరిగిన చర్చ అతనిలో చాలా అశాంతిని రేకెత్తించింది. తన అసహాయతకు తనమీద తనకే జాలీ, విచారం, సానుభూతీ, అసహ్యం కలుగుతున్నాయి సుందరంకి.

అతని అంతరాంతరాల్లోని సంఘర్షణ కంటిమీది కునుకును కరువు చేసింది

ఒక రాత్రివేళ —



Mod

ఇంటి బయటికివచ్చి దొడ్లోకి వెళ్లి నూతి గట్టుమీద కూర్చున్నాడు, సుందరం. దూరంగా లారీలు దూసుకుపోతున్న చప్పుళ్లు; ఒకటే అరా వివరంలేని నవ్వుళ్లూ — వినపడుతున్నై.

''అవును — నన్ను నేను క్షమించుకోలేని పరిస్థితిలో పడిపోయాను వాళ్లంతా అనేదాన్లో తప్పులేదు. అదంతా — వారికి తన బతుకుపట్ల ఆందోళన, తనపట్ల అభిమానం ఇది తనకు తెలుసు ఆ ఆందోళనకు మూలకారణమైన సమస్య గురించి మాత్రం తనకు మాత్రమే తెలుసు !''

ఇలా అనుకోగానే సుందరం వెన్ను జలదరించింది. గుండెలు బిగపట్టినట్లైంది అతని కళ్లముందు ఏవేవో ఆకారాలు మెదల సాగేయి వాటిల్లో అతను స్ఫుటంగా గుర్తించ గలిగిందల్లా ఒక్కటే ! — అది తెరచుకుంటున్న మొసలినోరు !

అవును. అతి తెలివితక్కువతనంతో తానా మొసలి నోట్లో చిక్కుకున్నాడు అప్పట్నుంచీ తన బతుకు బోనులో పడిన ఎలుకపిల్ల బతుగ్గా మారిపోయింది. అప్పట్నుంచీ— ఎన్నో రాత్రులు తను తన ప్రాణం తీసుకో బోయాడు. కానీ, అది మరింత మూర్ఖత్వంగా తోచి ఎప్పటికప్పుడు ఆ ప్రయత్నాన్ని విరమించు కుంటూ వస్తున్నాడు 'విరమించుకోవడం కాదేమో — బహుశా — వాయిదా వేసుకుంటూ వస్తున్నానేమో' అనిపించింది. సన్నగా నవ్వుకున్నాడు, సుందరం

నీరసంగా కూర్చుండిపోయిన సుందరంకి ఒక్కసారిగా ఆ రోజు గుర్తుకొచ్చింది అవును, ఆ రోజు — అప్పటికింకా తను బ్రహ్మచారి

తన సహోద్యోగి ప్రసాద్‌తో కలిసి ఏదో రిక్రియేషన్ క్లబ్‌కి వెళ్లాడు. ప్రసాద్ పేకాట ఆడతాడు ఆ రాత్రి బాగానే సంపాదించాడతను. బాగా పొద్దుపోయిన తర్వాత — ఇద్దరూ ఆటోలో బయల్దేరారు ఇద్దరూ వుండేది ఒకచోట కానీ, ఆటో మరో దారి పట్టింది తన జీవితానికీ అదే మలుపైపోయింది ఆటో ఆగిన తర్వాత — తాను ముందడుగు వేస్తూ తననూ ఆ యింట్లోకి ఆహ్వానించాడు, ప్రసాద్ క్షణాల తర్వాత తెలిసిపోయింది తనకు — అప్పుడు తానెక్కడ వున్నదీ, ప్రసాద్ చేసిన పనేమిటో. అతనాయింటికి పాతకాపు జీవితాన్ని రుచి చూడమని తనని గదిలో వదిలేసి పక్కకి పోయాడు ప్రసాద్ తనను చెయ్యి పట్టుకుని లాక్కుని తనలో చేర్చుకుంది ఆమె ! ఆమే — రమణి !! ఆ తర్వాత తనకేమీ తెలియదు మళ్లీ తాను ఆవైపు వెళ్లనూలేదు ప్రసాద్‌ని తిట్టాడు ఆ పనినీ, అతన్నీ ఏవగించుకున్నాడు, తనను తాను అసహ్యించుకున్నాడు. కానీ — జీతాల రోజున — తను బయటికి వస్తుంటే ఒక గళ్లలుంగీవాలా, ఒక కసాయి — గేటు బయట నిలవేశాడు. చెయ్యి పట్టుకుని ప్రక్కకి లాక్కుపోయాడు ఒక ఇరానీ హోటల్లో 'టీ' ఇప్పిస్తూ చెప్పాడు. నెలనెలా మూడొందలు తనకివ్వాలి అదంతే ఎందుకంటే — ఇందుకూ అంటూ ఒక పాతిక ఫొటోలు తన ముందుంచాడు తనకు కళ్లు బైర్లు కమ్మినై. కాళ్లూ,చేతులూ చల్లబడినై. వాటన్నిటిలోనూ తానూ రమణీ— నగ్నంగా—వివిధ భంగిమల్లో కనిపిస్తున్నారు ! 'అన్యాయం, దారుణం, దుర్మార్గం' అని గొంతెత్తి అరవాలనిపించింది. కానీ, అతను తన డొక్కల్లో బొటనవేలిని నొక్కి— ''ఎట్లాంటి పిచ్చిపన్లు చేసినా డొక్క చీరేస్తా, జాగ్రత్త ఉద్యోగం పోవడమే కాదు, సరాసరి పైటిక్కెట్టు కొనిస్తా'' అని హెచ్చరించాడు ఆ రాత్రి ఖాళీ జేబుల్తో ఇంటికిచేరి ప్రసాద్‌ని అనరాని మాటలు అన్నాడు తాను ప్రసాద్ చాలా తేలిగ్గా నవ్వేశాడు 'పెద్ద మునిగిపోయిందేం లేదు అడపాదడపా వెళ్తూ వాళ్ల 'కష్టమర్'గా వుంటే— ఇలాంటి అవస్థం వుండదు. నే చెప్తాలే' అన్నాడు రోగ్ ! తాను జుట్టు పీక్కున్నాడు. తల పగలగొట్టుకున్నాడు, ఏడ్చాడు, సిగ్గుపడ్డాడు, చెంపలు వాయించుకున్నాడు ! కానీ, ప్రసాద్ మాట వినలేదు! మళ్లీ ఆ గడప తొక్కలేదు! తనకంతటి మహాబలం ఎక్కడిదా అనీ, ఎలా వచ్చిందా అనీ ఎన్నోసార్లు ఆలోచించాడు జవాబు దొరకలేదు కానీ అది నిజంగా నిలిచింది !

ఆ తర్వాత చాలాసార్లు, ఆ వుద్యోగం మానేసి అడ్రస్ లేకుండా ఆవూరు వదిలి వెళ్లి పోవాలనీ అనుకున్నాడు, కానీ, అంతలోనే పెళ్లి జరిగిపోయింది తనొక గుదిబండకు కట్టివేయ బడ్డాడు ఉద్యోగం వదిలేస్తే కలిగే పర్యవసానాలూ— భయపెట్టినై బదిలీకీ అవకాశం లేదు, తమ కంపెనీకి బ్రాంచీలు లేవు అప్పట్నుంచీ తన కష్టార్జితం గద్ద తన్నుకు పోతూనేవుంది ! తిన్న పంజాదెబ్బనుంచీ కోలుకో లేకుండానే వున్నాడు, తను !

ఇంట్లోకి వచ్చేశాడు సుందరం ప్రసన్న లేచి వుంది. మాట్లాడకుండా తన పక్కమీద వాలేడు ! జాలిగా భర్తవైపు చూసి, అతనికేసి కదిలింది, ప్రసన్న !

బెరుగ్గానే భర్త ప్రక్కకి చేరింది, ప్రసన్న అతను గోడవైపు తిరిగి పడుకునివున్నాడు

లాలనగా అతని భుజంమీద చెయ్యి వేసింది అతను చలించలేదు నెమ్మదిగా కుడిచేత్తో అతన్ని ముఖాన్ని స్పృశించింది అతని కళ్లల్లోని చెమరింపు నులివేడిగా తగిలింది ప్రసన్న మనసు జాలితో కరిగిపోయింది

అతన్ని తనవైపు తిప్పుకుని గట్టిగా కౌగలించుకునేసరికి — ఆమెలోని బేలతనం - బావురుమనకుండా వుండలేకపోయింది

తన మనసులాగే ఆమె మనస్సు, అనేక రకరకాల వేదనలతో కశలి, వివశమైపోతోందని గ్రహించగలిగేడు — సుందరం

* * *

తెల్లవారుతూనే వెళ్లిపోయారు, తండ్రీ, రామ్మూర్తీ. నాలుగు రోజులు రామ్మూర్తి ఇంట్లోవుండి పల్లెకు పోతానని చెప్పి సెలవు తీసుకున్నాడు — మాధవయ్య

* * *

ఆ మర్నాడు —

ఆఫీసులో — ఉద్యోగులు ఏదో నాటకం వేస్తుంటే కూర్చుండిపోయాడు సుందరం

ఆ నాటకంలో ఒక పాత్ర — అతనికి బాగా

సెక్స్-సైన్స్
సెక్స్ సమస్యల భయాందోళనలను పోగొట్టి సుఖప్రదమైన దాంపత్య జీవితానికి ప్రతి ఇంటా వుండవలసిన ప్రతి ఒక్కరూ చదవవలసిన సెక్స్ విజ్ఞాన దర్శిని.
డా॥ సమరం
సెక్స్-సైన్స్
5 భాగముల పూర్తి సెట్ రూ॥ 50/-
విడిగా ఒక్కొక్క భాగం రూ॥ 10/-

నవభారత్ '83
నిత్య జీవితంలో ఉత్పన్నమయ్యే ఆరోగ్య మానసిక సమస్యలను శాస్త్రీయంగా హేతుబద్ధంగా విశ్లేషించి సత్వర పరిష్కారాలను సూచిస్తున్న
డా॥ సమరం రచనలు
హెల్త్-సైన్స్ రూ. 15/- ఇంట్లో ఎవరికైనా సుస్తీచేస్తే గాబరా పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తెలుసుకోవలసిన విషయాల వివరణ.
సైన్స్-సెన్స్ రూ. 15/- మూఢ ఆచారాల అజ్ఞానపు చీకట్లలో కొట్టుమిట్టాడే కుటుంబాలకు మా డాక్టర్ అందిస్తున్న జ్ఞాన జ్యోతి!
మనస్తత్వము-సైన్స్ రూ. 15/- రకరకాల మనుషులు వారివారి ఆలోచనలు, రకరకాల మానసిక భయాందోళనలు అట్టివారిని తీర్చిదిద్దే సలహాల సమాహారం.
మా దగ్గరి బుక్‌స్టాల్స్‌లో లభించును లేదా పుస్తకం వెల M O చేయండి పోస్టుఖర్చులకు VPP పంపబడును
నవభారత్ బుక్ హౌస్ కొగల్‌మర్రి రోడ్ విజయవాడ 2.

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

పెండ్లి ముందు, తర్వాత!
వ్యక్తిగత గుప్తరోగములకు, శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును
భారత ప్రఖ్యాత సెక్సు స్పెషలిస్టు
Dr. RAI (GOVT.REGD)
ఉ॥ 8-00 TO 1-00 వరకు సా॥ 4-00 TO 9-30 వరకు
* ఆదివారం సెలవు లేదు
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
మనోహర్ టాకీస్ వద్ద
సెయింట్ మేరీస్ రోడ్
సికింద్రాబాద్-3
PHONE. 76795

ఇది మీకు చాలా ఉపయోగం

మీకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలా ఉపయోగం. అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పంశ్రమలకె లాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్నిమతాల వివాహ, విడాకుల నిబంధనలు స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, చెడ్డవారితో ప్రమాదంరాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి, ఇండ్లస్థలాలకెలా ధరఖాస్తు పంపాలి, లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధరూల్సు, వాటినుంచి రక్షణవివరాలు, మీరుతెలుసుకోదగిన అనేక చట్టాలవివరాలు, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటీషన్లు, ఫిర్యాదులు ఉత్తరాలు ఎలావ్రాయాలి, వాటివివిధ నమూనాలు అందున్నాయి. సుమారు 300 పేజీలపుస్తకం. ధర రూ॥ 12. వి పి. పోష్టుఖర్చు రూ॥ 3. అదనం. దేశసేవ ప్రచురణలు, నెం. 2, ఇందిరానగరు, వెంగలరావునగరు టాంకుసమీపాన హైదరాబాదు-500890కు, మీఉపయోగానికి వ్యవహారధర్శినిపుస్తకం ఒకటి వి పి పోష్టుద్వారా మాకు పంపించమని నేడే ఉత్తరం వ్రాయండి

ఫెయిలైన/డిటెయిన్/డిబార్ కాబడిన విద్యార్థులకు

శుభవార్త!

15 సం పై బడినవారు లేదా ఎస్ ఎస్ సి. ఫెయిలైనవారు ఇంటర్‌కు (ఒక సి. ., F) కూర్చొనవచ్చును. అన్ని యూనివర్శిటీలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే గు..ంప బడినది వివరాలకు స్వయంగా సంప్రదించండి. ★ రు. 5/- MO ద్వారా పంపండి.

S V. Colege of Correspondence,
3-6-430/1, Adjacent Post Office, Above RAJA RANI HOTEL,
Himayat nagar, HYDERABAD-500029.
B O, 4-8-66, Near Old Bus Stand,
PEDDAPALLI-505172, Karimnagar.

మీరూ...చెప్పండీ కథ

నవ్వింది. అతనొక - ఎమ్మే. నిరుద్యోగి. ఉద్యోగ ప్రయత్నాల్లో విసిగి వేసారి, పట్టువదలిన విక్రమార్కుడై — చివరికి — స్వతంగా పాత పుస్తకాలషాపు తెరుస్తాడు. ఆ బంకులోనే ఒక ప్రక్కగా బిస్కెట్లూ, టీ అమ్మకం ప్రారంభిస్తాడు. అతనంటాడు — "మిథ్యా గౌరవానికి పోకుండా విజాయితీగా నడిబజార్లో మనల్ని మనం అమ్ముకున్నైనా బతకడంలో నామోషీలేదు ఈ చచ్చు ఉద్యోగాలకంటే, పచ్చిమిరపకాయ బజ్జీల వ్యాపారం చాలా అమవైన సంపాదనా మార్గం."

ఈ మాటలు సుందరం మనసును కదిలించివై; గుండెను కుదిపినై; మేధస్సును మధించ సాగినై.

ఏదో వొక నిర్ణయానికి రామన్నట్లు వడివడిగా నడవడం మొదలెట్టాడు.

నారాయణగూడా చౌరస్తా దాటాడు నడిరోడ్డుమీద లారీ ప్రమాదం. జనాన్ని తోసుకుంటూ వెళ్లిచూశాడు. డ్రైవరూ, మరోవ్యక్తి రక్తపు మడుగులో చచ్చిపోయివున్నారు.

అవును — ఆ మరోవ్యక్తి—గళ్లలుంగీవాలా!

సుందరంకి కళ్లు తిరిగినై. తూలి పడబోయి నిలదొక్కుకున్నాడు.

అతని కళ్లముందు — ఒక్కసారిగా, గజేంద్రుణ్ణి పట్టి పీడిస్తున్న మొసలిమీదికి విడిచిన విష్ణుచక్రమే కవిపించసాగింది!

వూనికగా అడుగులు వేసుకుంటూ ముందుకు కదిలేడు.

"నడిబజార్లో మనల్ని మనం అమ్ముకున్నైనా బతకడంలో నామోషీలేదు"—

ఈ మాటలే అతని చెవుల్లో మార్మోగసాగినై.

ఈ మాటల వెనగ్గా— అతని చూపుల కెదుట— నిరుద్యోగి ఎమ్మే!

అతని చూపు ఇప్పుడు రేపటి వైపు సంధించి వుంది!

మొసలి మరణం యాదృచ్ఛికం కావచ్చుగానీ, సుందరం నిర్ణయం మాత్రం— ఇసుకతిన్నెమీద లేచిన ఇంద్రభవనం కాదు!

పొరపాటున గానీ, గ్రహపాటున గానీ—ఏదో మనిషికి— తన అడ్రస్ తెలిసే అవకాశం లేని ఊరు— సుందరం మేధస్సులో — చుక్కలా పొడసూపింది!

అవును— సుందరం పిరికివాడయితే కావచ్చు కానీ, అతనిప్పుడు కాలిలో ముల్లూ, కంట్లో నలుసూ తీసేసిన హాయితో ఊపిరి పీల్చుకున్నాడు!

తన మేధస్సులోని చుక్కతో ఒకే ఒక్క కోరికని ఆబగా, ఆత్రంగా, ఆర్ద్రంగా, ఆవేదనగా అడిగేడు — "మనిషి మనిషికీ చెప్తావు కదూ, ఈ కథ ?!"

★